ప్రజాశక్తి
శుక్రవారం 21 జూన్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నిజాయితీతో పని చేయండి : మంత్రి కొల్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రెవెన్యూ ఉద్యోగులు నీతి నిజాయితీలతో పనిచేయాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర రెవిన్యూ సూచించారు.గురువారం రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా రెవిన్యూ యంత్రాంగం కలెక్టరేట్లో మీటింగ్ హాల్లో రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని రెవెన్యూలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను మంత్రి కొల్లు రవీంద్ర...డిఆర్ఓ, రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రెవెవిన్యూ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1786 జూన్ 20న బోర్డ్ ఆఫ్ రెవిన్యూగా బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ శాఖ ప్రతి ఏడాది జూన్ 20వ తేదీన రెవెన్యూ డే గా జరుపుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. జనన మరణ ధ్రువపత్రాలు జారీ వంటి ఎన్నో ప్రజల అవసరాల మేరకు రెవెన్యూ శాఖ సేవలు అందిస్తోందన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో రెవెన్యూ మంత్రిగా పనిచేశారని, రెవెన్యూ శాఖ పట్ల ముఖ్యమంత్రి పూర్తి అవగాహన కలిగి

రిటైరైన రెవెన్యూ ఉద్యోగులను సత్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ఉన్నారని అన్నారు. వ్యవస్థలు ముఖ్యమని, కొన్ని ప్రభుత్వాలు వ్యవస్థలను నాశనం చేశాయని, వ్యవస్థలు నాశనం కావడం సమాజానికి చేటు అన్నారు. రెవెన్యూ శాఖ శాశ్వతమైనదన్నారు. నీతి నిజాయితీతో పనిచేయాలని ఉద్యోగులకు సూచిస్తూ మీకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు.డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ కలెక్టర్ గారి అనుమతితో కొత్తగా చేరిన రెవిన్యూ ఉద్యోగులకు రెవెన్యూ సబ్జెక్టు పట్ల అవగాహన కల్పించేందుకు, కార్యాలయం విధివిధానాలు తెలియ చేసేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. తొలుత ఉద్యోగ విరమణ పొందిన రెవెన్యూ ఉద్యోగులు విధి నిర్వహణలో తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య సూపరిన్టెంట్లు తేజేశ్వరరావు, దుర్గా కిషోర్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు ప్రమాణ స్వీకారం

ఉమ్మడి కృష్ణాలో నూతనంగా అసెంబ్లీలోకి ఆరుగురు

రెండోసారి ఐదుగురు ● మూడోసారి ఇద్దరు ● అత్యధికంగా నాలుగోసారి ఒకరు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని టిడిపి, జనసేన, బిజెపి కూటమికి చెందిన 14 మంది శాసనసభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ రెండు జిల్లాల్లోని 14 అసెంబ్లీ స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేశారు. రెండు పార్లమెంట్ స్థానాల్లోనూ విజయం సాధించారు. ఇటీవల కృష్ణాజిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్‌తోపాటు పలువురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈనెల 21, 22 తేదీల్లో రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నికతోపాటు ఎంఎల్‌ఎల ప్రమాణ స్వీకారం జరగనున్నాయి.

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, విజయవాడ, మచిలీపట్నం లోక్‌సభ స్థానాల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయ దుందుభి మోగించింది. రెండు జిల్లాల్లోని 14 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి 12 చోట్ల, జనసేన, బిజెపి ఒక్కోచోట గెలుపొందాయి. విజయవాడ లోక్‌సభ స్థానాన్ని టిడిపి దక్కించుకోగా, మచిలీపట్నం స్థానాన్ని జనసేన గెలుచుకుంది. గత ఎన్నికల్లో ఉమ్మడి కష్ణా జిల్లాలో వైసిపి ఆధిపత్యం ప్రదర్శించింది. 16 అసెంబ్లీ స్థానాలకుగాను 14 చోట్ల గెలుపొందింది. మచిలీపట్నం లోక్‌సభ స్థానాన్ని దక్కించుకుంది. టిడిపి రెండు అసెంబ్లీ స్థానాలు, విజయవాడ లోక్‌సభ సీటును గెలుచుకుంది. గతంలో కష్ణా జిల్లాలో 17 నియోజకవర్గాలుండేవి. 2009 నియోజక వర్గాల పునర్విభజన తర్వాత ఇవి 16కు పరిమితమయ్యాయి. ముదినేపల్లి, కంకిపాడు నియోజకవర్గాలు పూర్తిగా అదశ్యమయ్యాయి. ఉయ్యూరు.. పెనమలూరుగా, నిడుమోలు, పామర్రుగా, మల్లేశ్వరం.. పెడన నియోజ కవర్గంగా మారాయి. కొత్తగా

విజయవాడ సెంట్రల్ ఏర్పడింది. గత ఎన్నికల్లో తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, పెనమలూరు, గుడివాడ, పామర్రు, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, కైకలూరు, నూజివీడు స్థానాలను వైసిపి గెలుచుకుంది. విజయవాడ తూర్పు, గన్నవరంలలో టిడిపి విజయం సాధించింది. 2022లో జిల్లాల విభజనతో నూజివీడు, కైకలూరు నియోజవర్గాలు ఏలూరు జిల్లా పరిధిలోకి వెళ్లాయి. 2024 ఎన్నికల్లో కష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం నుండి రెండోసారి ఎంఎల్‌ఏగా విజయం సాధించిన కొల్లు రవీంద్ర గనులు, జియాలజీ, ఎక్సైజ్‌శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన 2014లోనూ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది.

తొలిసారి ఆరుగురు

ఉమ్మడి కష్ణా జిల్లాలో ఆరుగురు ఎంఎల్‌ఎలు తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. వీరిలో పామర్రు నుంచి వర్ల కుమార్ రాజా, గుడివాడ నుంచి వెనిగండ్ల రాము, విజయవాడ (మిగతా 2లో)

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన నిరసన తెలుపుతున్న విద్యార్థులు వార్త 8లో

నీట్ అవకతవకలపై విచారించాలని విద్యార్థుల నిరసన

వార్త 2లో

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ప్రశాంతి

పవన్ కళ్యాణ్‌ను కలిసిన డిల్లీరావు, ప్రశాంతి

విమానాశ్రయ బాధితులకు నష్టపరిహారం

● విస్తరణపై సమీక్షలో కలెక్టర్ డికె.బాలాజీ

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణలో భాగంగా నెలకొన్న భూ సమస్యలపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సమీక్షించారు. గురువారం సాయంత్రం ఆయన గన్నవరం విమానాశ్రయంలోని విశిష్ట అతిథుల భవనంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి విస్తరణ సమస్యలపై ఎయిర్పోర్ట్, సిఆర్డిఏ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విమానాశ్రయ విస్తరణ అభివద్ధికి ఎంతో మంది రైతులు, గ్రామవాసులు తమ భూములను ఇచ్చారని, వారందరికీ నష్టపరిహారం చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా దావాజీగూడెం, బుద్ధవరం, రాజీవ్‌కాలనీ, అల్లాపురం గ్రామ వాసులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద చిన అవుటపల్లిలో ఐదు సెంట్ల

స్థలంతోపాటు రూ.9 లక్షల నగదును కొంతమందికి చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన వారందరికీ నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విమానాశ్రయ అభివద్ధికి భూములు ఇచ్చే ప్రైవేటు వెంచర్ల యజమానులకు అజ్జంపూడి గ్రామంలో భూమికి భూమి కేటాయింపు, లేఅవుట్ అభివద్ధికి అవసరమైన నిధుల కోసం ఏపీసిఆర్డిఏ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రైతులకు ప్రతిఏటా చెల్లించాల్సిన యాన్యుటి చెల్లింపునకు సైతం చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్పోర్ట్ ప్రహరీ వెంబడి అనధికారిక కట్టడాలు, డ్రైనేజ్ పునరుద్ధరణకు (మిగతా 2లో)

పెరిగిన దుర్గమ్మ హుండీ ఆదాయం

16 రోజుల్లో రూ.3.24 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కనక దేవస్థానం ఆదాయం అనూహ్యంగా పెరిగింది. రోజువారీ హుండీ ఆదాయం సగటున రికార్డు స్థాయికి చేరింది. గురువారం జరిగిన హుండీ లెక్కింపులో 16 రోజులకు నగదు రూ.3 కోట్లా 23 లక్షల 75 వేల 523 ఆదాయం వచ్చింది. ఇది సగటున రోజుకు 20 లక్షల 23 వేల 470 రూపాయలుగా ఉంది. కానుకల రూపంలో బంగారం 694 గ్రాములు, వెండి 6 కిలోల 264 గ్రాములు సందర్శకులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. అలాగే విదేశీ కరెన్సీ అమెరికన్ కరెన్సీ 516 డాలర్లు, ఆస్ట్రేలియా 100 డాలర్లు, కొరియా 1000 ఒన్‌లు, ఇంగ్లాండ్ 40 పౌండ్లు, ఓమన్ 100 బైంసాలు, కెనడా 15 డాలర్లు, యుఎఇ 25 దిర్హమ్స్, కువైట్ 1 దినార్, ఖతార్ 24 రియాల్స్, సింగపూర్ 2 డాలర్లు వచ్చాయి. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఈవో కె.ఎస్.రామరావు తదితరులు పర్యవేక్షించారు. ఆన్‌లైన్ ద్వారా రూ.59,380 ఆదాయం వచ్చింది.

దుర్గగుడి హుండీని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

రైతుబజార్ల ద్వారా టమోటా : కలెక్టర్ వార్త 2లో

పలువురికి ఎంపి చిన్ని అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గురువారం పలువురు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ (ఎజి)గా బాధ్యతలు చేపట్టిన దమ్మాలపాటి శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి ఆరాచక పాలనపై చేసిన న్యాయపోరాటంలో కీలకపాత్ర పోషించారని అభినందించారు.

ద్వారకా తిరుమలరావుకు శుభాకాంక్షతులు తెలుపుతున్న ఎంపి కేశినేని చిన్ని

దమ్మాలపాటి ఎన్టీఆర్ జిల్లా వాసి కావటం గర్వకారణంగా ఉందన్నారు. అలాగే ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఎఐసిఎఫ్) 28వ వార్షికోత్సవ వేడుకలు గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపి కేశినేని శివనాథ్ సమక్షంలో జరిగాయి. ఎఐసిఎఫ్ స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ చాట్ల రాజశేఖర్‌తో కలిసి ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి కొల్లుకు జన్మదిన శుభాకాంక్షలు

రాష్ట్ర గనులు, భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను ఎంపి కేశినేని చిన్ని భారతీనగర్‌లోని మంత్రి కొల్లు రవీంద్ర నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు.

నూతన డిజిపికి పుష్పగుచ్ఛం అందజేత

రాష్ట్ర నూతన డిజిపిగా నియమితులైన ఎపిఎస్ఆర్‌టిసి ఎమ్‌డి సీహెచ్ ద్వారకా తిరుమలరావును విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ బస్టాండ్‌లోని ఎమ్‌డి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

పవన్ కళ్యాణ్‌ను కలిసిన డిల్లీరావు, ప్రశాంతి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని గవర్నర్‌పేట క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, పర్యావరణ, అటవీ, శాస్త్రసాంకేతిక శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను గురువారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ప్రశాంతి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిల్లీరావు, పి.ప్రశాంతి దంపతులిద్దరూ కలిసి వెళ్లి ఉప ముఖ్యమంత్రిని కలిశారు.

రైతుబజార్ల ద్వారా టమోటా

ప్రజాశక్తి - విజయవాడ : టమోటా ధరలు అధికంగా ఉన్న నేపథ్యంలో మార్కెటింగ్ శాఖ వారు చిత్తూరు జిల్లా నుంచి టమోటాను కొనుగోలు చేసి లాభం నష్టం లేని విధంగా వినియోగదారులకు రైతుబజార్ల ద్వారా అందిస్తామిని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్‌తో కలిసి మార్కెట్లో టమోటా, ఉల్లిపాయలు, ఇతర కూరగాయల లభ్యతతోపాటు వాటి ధరలపై సమావేశంలో చర్చించారు. అధిక వేడిమి వల్ల దిగుబడులు గణనీయంగా తగ్గాయని, ఏటా ఇదే పరిస్థితి ఉంటోందని అధికారులు వివరించారు. దీంతో మార్కెటింగ్ శాఖ ప్రతి జిల్లాకు రూ.5 లక్షలతో రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటుచేసి మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా అధిక ధరలు గల కూరగాయలను తక్కువ ధరకు లభ్యమయ్యే చోట కొనుగోలు చేసి వాటిని రైతు బజార్ల ద్వారా లాభంనష్టం లేని విధంగా వినియోగదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. హోల్‌సేల్ మార్కెట్లున్న చిత్తూరు జిల్లాలోనే కిలో రూ.60 నుంచి రూ. 88 వరకు ధర ఉంటోందని, ధరలు సాధారణ స్థితికి వచ్చేంతవరకు ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేసి రైతు బజార్ల ద్వారా అందిస్తామని తెలిపారు. కూరగాయల ధరలతో పాటు ఇతర నిత్యావసరాల ధరలపై కూడా సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు సమీక్షించారు. ఈసమావేశంలో మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.దివాకర్, మార్క్‌ఫెడ్ డీఎం కె.నాగమల్లిక, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్ కె.మంగమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.బాలాజీ కుమార్, ఇన్‌ఛార్జ్ డీఎస్‌వో, ఏఎస్‌వో సి.లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం రెవెన్యూ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో) వి.శ్రీనివాసరావు. డే శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జెసి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనిచేయడం గర్వపడాల్సిన విషయమన్నారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ కె.రమేష్ కుమార్, జిల్లా ప్రెసిడెంట్ డి.శ్రీనివాస్, కార్యదర్శి బత్తిన రామకష్ణ, ఏపీ జేఏసీ అమరావతి సెక్రటరీ జనరల్ పాలిశెట్టి దామోదర్, ఏపీఆర్ఎస్ఏ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.శ్రీనివాస మూర్తి, ఎస్.రవీంద్రనాథ్, విజయవాడ డివిజన్ ప్రెసిడెంట్ సీహెచ్ అప్పారావు, కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ యు.ఆనంద్, కె.నాగభూషణం, కోశాధికారి మధు, ఫయాజ్, ఏపీజేఏసీ అమరావతి నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలకు రుసుము వసూలు చేస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో శ్రీకారం చుట్టిన ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశించారు. ఉచిత వైద్య సేవలపై రోగుల నుండి రుసుము వసూలు చేసే ఆసుపత్రి యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ పథక అమలుపై కలెక్టరేట్‌లో గురువారం ఆయన తన ఛాంబర్‌లో జిల్లా క్రమశిక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో కమిటీ సభ్యులు ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. జె.సుమన్, డియంహెచ్‌వో డా.యం సుహాసిని, డిసిహెచ్ డా.బి.సి.కె. నాయక్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జి.సమరం పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

నేడు ప్రమాణ స్వీకారం

పశ్చిమ నుంచి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి), తిరువూరు నుంచి కొలికపూడి శ్రీనివాసరావు, గన్నవరం నుంచి యార్లగడ్డ వెంకట్రావు, పెడన నుంచి కాగిత కష్ణప్రసాద్ తొలిసారిగా అసెంబ్లీలోకి ప్రవేశించనున్నారు. అయితే సుజనా చౌదరికి గతంలో కేంద్ర సహాయ మంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా పనిచేసిన అనుభవం ఉంది.

రెండోసారి ఐదుగురు

అలాగే అసెంబ్లీలో రెండోసారి అడుగుపెడుతున్న వారు ఐదుగురు ఉన్నారు. పెనమలూరు నుండి బోడే ప్రసాద్, మచిలీపట్నం నుండి కొల్లు రవీంద్ర, నందిగామ నుండి తంగిరాల సౌమ్య, మైలవరం నుండి వసంత కష్ణప్రసాద్, విజయవాడ సెంట్రల్ నుండి బోండా ఉమామహేశ్వరరావు గెలుపొందారు. వీరంతా గతంలో కూడా శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు.

మూడోసారి ఇద్దరు

జగ్గయ్యపేట నుంచి ఇప్పటికే టిడిపి తరుపున రెండుసార్లు గెలిచిన శ్రీరాం రాజ్ గోపాల్ తాతయ్య తాజాగా మూడోసారి విజయకేతనం ఎగరవేసి అసెంబ్లీకి వెళుతున్నారు. విజయవాడ తూర్పు నుంచి టిడిపి తరపున పోటీ చేసిన గద్దె రామ్మోహన్ హ్యాట్రిక్ విజయం సాధించారు. తూర్పులో సిట్టింగ్ ఎంఎల్‌ఎ అయిన గద్దె గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గన్నవరం నుంచి ఎంఎల్‌ఎగా గెలిచారు. గతంలో విజయవాడ ఎంపీగానూ పనిచేశారు.

నాలుగోసారి ఒకరు

అవనిగడ్డ నుంచి మండలి బుద్ధప్రసాద్ నాలుగోసారి ఎంఎల్‌ఎగా విజయం సాధించారు. గతంలో కాంగ్రెస్ నుంచి రెండుసార్లు, టిడిపి తరపున ఒకసారి ఎంఎల్‌ఎగా గెలిచారు. తాజాగా ఆయన జనసేన తరపున పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి రెండుసార్లు గెలుపొంది మంత్రిగా పనిచేసిన అనుభవం బుద్ధప్రసాద్‌కు ఉంది. రాష్ట్ర విభజన తర్వాత 2019లో టిడిపి ప్రభుత్వ హయాంలో ఉప సభాపతిగా పనిచేశారు.

కాల్వలు, డ్రైన్ల మరమ్మతులపై ఆశలు

గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం కాల్వలు, డ్రైన్ల మరమ్మతులను నిర్లక్ష్యం చేసింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు కనీస నిర్వహణ పనులు చేయకపోవడంతో అవి తూడు, గుర్రపుడెక్క, నాచుతో నిండిపోయాయి. ఈ క్రమంలోనే తొలుత కాల్వలు, డ్రైన్లకు కనీస మరమ్మతుల నిర్వహణకు ప్రజాప్రతినిధులు తక్షణం చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ మొదలైంది. ఈ సీజన్లో కృష్ణాజిల్లాలో 4.30 లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేస్తారు. ఇంకా వర్షాలు సరిగా పడకపోవడంతో సాగు నీటి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. సాగు నీటి సలహా మండలి సమావేశం నిర్వహించి నీటి విడుదల ప్రణాళికను విడుదల చేయాల్సి ఉంది. కాల్వల శివారు ప్రాంతాలకు నీరందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

విమానాశ్రయ బాధితులకు నష్టపరిహారం

తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన అధికారులతో కలిసి చినఅవుటపల్లిలో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లు, విమానాశ్రయానికి సమీపంలో ఏలూరు కాలువపై బ్రిడ్జి నిర్మాణ ప్రాంతం, అజ్జంపూడిలో ప్రైవేట్ వెంచర్ల భూ యజమానులకు స్థల అన్వేషణకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన చినఅవుటపల్లిలో ప్లాట్లు కేటాయించబడిన లబ్ధిదారులతో ముఖాముఖి సంభాషించారు. లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్ లలో విద్యుత్, నీటి వసతి, మెరక పనులు చేయిస్తామని, ఇంకా నష్టపరిహారం నగదు చెల్లించాల్సిన వారికి చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విమానాశ్రయం సమీపంలో గల ఏలూరు కాలువ వద్దకు చేరుకుని అక్కడి పరిస్థితులను మ్యాప్ సహాయంతో పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి ఉన్న అవరోధాలను పరిష్కరించాలని, వెంటనే నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎమ్ఎల్కే రెడ్డి, జనరల్ మేనేజర్ (సివిల్) కే రామాచారి, గుడివాడ ఆర్డీవో పి పద్మావతి, గన్నవరం తహసిల్దార్ ఎన్ఎస్ పవన్ కుమార్, సిఆర్డిఏ తహసిల్దార్ పాపయమ్మ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ పోయినవి

బాణావతు గోపికృష్ణ S/o నరసింహారావు పేరు గల ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ సర్టిఫికేట్ నెం. **149135/A1, Date of Registration 27-01-2022** ఒరిజినల్స్ తీసుకొని ది. **5-6-2024**న మైలవరం నుండి విజయవాడ కాళేశ్వరరావుమార్కెట్‌కు వస్తుండగా కాళేశ్వరరావు మార్కెట్ ఏరియాలో పోయినవి. దొరికిన వారు అందజేయగలరు.
సెల్ నెం. : **7780380643**

మహారాజశ్రీ మొవ్వ జూనియర్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో
ఓ.యస్. నెం. 36/2022

బిట్వీన్ :
మత్తి శ్రీవల్లి కృష్ణ ప్రియ తండ్రి : (లేట్) గోపాలకృష్ణమూర్తి, శ్రీ వెంకటసాయి కృష్ణ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, చల్లపల్లి, చల్లపల్లి మండలం ..... వాది
మరియు
డి4 : మర్రి శ్రీనివాసరావు, తండ్రి వెంకటేశ్వరరావు, 11వ వార్డు (జిపిఎ హోల్డర్ 1 నుండి 4వ ప్రతివాదులకు) చల్లపల్లి, కృష్ణాజిల్లా - 521176 ..... 4వ ప్రతివాది
డి5 : ఎం.ఎస్.వి. కన్‌స్ట్రక్షన్స్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్ కం బిల్డర్ మర్రి శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వరరావు, 11వవార్డు, చల్లపల్లి... 5వ ప్రతివాది

పై నెంబరు దావాలో వాది ప్రతివాదులపై కాంట్రాక్టర్‌ను బట్టి దావా షెడ్యూల్ ఆస్తిపై పై కోర్టునందు దావా దాఖలు చేయగా సదరు దావాలో 4వ మరియు 5వ ప్రతివాదులకు దావా నోటీసు నిమిత్తం ది. 25-6-2024న వాయిదా అయివున్నది. కావున సదరు ప్రతివాదులు అయిన 4 మరియు 5వ వార్లు ది. 25-6-2024న పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియజేసుకొనవలెను. లేనిచో పరోక్షంగా తీర్మానించబడును.

శ్రీ వల్లభనేని రామారావు, ఎం.కాం., ఎల్‌ఎల్.బి.,
శ్రీ కొడాలి మురళి, ఎం.ఎ., ఎల్‌ఎల్.బి.,
వాది తరపున అడ్వకేట్స్

CHANGE OF NAME

I, **Shaikh Mukbul S/o Shaikh Mahabub Jani (old name)** Resident of 18-446,Edgah road,darussalam Madina Masjid,Siddiqnagar,Kanuru,Vijayawada,Krishna Dist,AP.My Name has been changed to **Shaik Maqbool S/o Shaik Mahaboob jani (new name)**.Hereafter my name is known as **Shaik Maqbool S/o Shaik Mahaboob jani.**

IN THE COURT OF THE VIITH ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA.
A.S. NO. 210/2017

Between :
T.Ram Prasad & Others .... Appellants
And
T.Niranjana Rao, S/o Late Sambasiva Rao, R/o D.No.8-127-3, Near Ramabyam Veedhi, Gollapudi, Vijayawada Rura Mandal, Krishna District
.... Respondent No.3

ఈ నెంబరు అప్పీలులో సదరు రెస్పాండెంట్ నెం.3 కోర్టు ద్వారా నోటీసు పంపించిన అందుకొనక పోవుటచే పై కోర్టువారు పేపర్ పబ్లికేషన్ ఆర్డర్ చేసియున్నారు. ది.3-7-2024 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షమున అప్పీలు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా : 3-7-2024.

డి.వెంకట రమణారెడ్డి,
పి.శ్రీనివాసరావు,
అడ్వకేట్స్, విజయవాడ

ప్రకటన

నా క్లయింట్ అయిన ఎన్టీఆర్ జిల్లా, గొల్లపూడి, దేవినేనివారి వీధి వాస్తవ్యులు మోతుకూరి భూషారావు గారి కుమార్తె నాగ శ్రీదేవి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి, కృష్ణాజిల్లా కంకిపాడు మండలం, మద్దూరు గ్రామానికి చెందిన రావి (Late) అర్జునరావు గారి కుమారుడు రావి శ్రీనివాసరావు గారు తమ అవసరాల నిమిత్తం దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని అమ్మకమునకు పెట్టగా నా క్లయింట్ ఆస్తిని కొనదలచి కొంత నగదును ముందుగానే చెల్లించి విక్రయ ఖరారు ఒప్పందం పొందివున్నారు. మరియు మిగిలిన క్రయ ధనమును త్వరగా చెల్లించి సక్రమమైన registration పొందుటకు సిద్ధమవుతున్నారు. సదరు ఆస్థి పై ఎవరికైనను యే విధమైన హక్కులు, బాకీలు, తనఖాలు, దావాలు, మరియు దావాతగాదాలు వున్నచో ఇప్పటి నుండి 10 రోజులలోపు మాకు స్వయముగా గాని రిజిస్టర్డ్ పోస్ట్ ద్వార గానీ తెలియజేయగలరు. అటు పిమ్మట సదరాస్తిని నిర్వివాదమైనదిగా భావించి సదరు ఆస్తి పై నా క్లయింటు registration పొందగలరు. అటు పిమ్మట చేసే వాదనలు వగైరాలు నా క్లయింటును బైండ్ చేయజాలవు.

షెడ్యూల్-ఐటెమ్ నెం.1&2 : కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ వారి యిలాక, మద్దూరు గ్రామ పంచాయతి ఏరియాలో చేరిన మద్దూరు గ్రామం తాలూకు రీ సర్వే నెం.233/2 రు దాఖలా య.0.15 ట్లు శేరి పల్లం భూమి మరియు య.1.16 ట్లు శేరి పల్లం భూమికి హద్దులు: తూర్పు: నీ తాలూకు భూమి, ఈ రోజున నేను రావి హరికృష్ణ కు దఖలు పరిచిన భూమి, దక్షిణం: ఈ రోజున రావి హరికృష్ణకు దఖలు పరిచిన భూమి కొంతవరకు, 2వ ప్రతి భూమి కొంత వరకు, కృష్ణా నది, పడమర: పోరంబోకు స్తలం, ఉత్తరం: బొమ్మదేవర నరసింహారావు నాయుడు వగైరాల భూమి, పై 1వ ప్రతి భూమి.

— ఇట్లు: —
కొండవీటి అజయ్, న్యాయవాది,
డోర్ నం.33-03-15, F-2, బోయపాటి మాన్షన్, సూర్యారావుపేట, విజయవాడ. ✆ 9160038989

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఒ.పి.నెం: 365/2020

బిట్వీన్:
చల్లా రామారావు .... పిటీషనరు
మరియు
M/s.భారతి మోటార్ పార్శిల్ సర్వీస్, రిప్.బై ఇట్స్ డివిజనల్ మేనేజర్ వగైరాలు ..... రెస్పాండెంట్లు
టు,
R-3: ఉప్పాల రాజు, తండ్రి.సత్య నారాయణ, నివాసం:డోర్ నెం.41-29/6-67, షేక్ వల్లీ అహమొద్ వీధి, విజయవాడ-520013, కృష్ణా జిల్లా, (లారీ డ్రైవర్, నెం: AP 16 X 3952).

పై నెంబరు O.Pలో పిటీషనర్ యాక్సిడెంటులో తగిలిన దెబ్బలుకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P లో 3వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియ జేయమని ది:10-07-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 10-07-2024

రావి మను దత్త,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
గుంటూరు.

కోర్టు నోటీసు
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం 71/2023 ఇన్ ఓ.ఎస్ నెం.212/2021

బిట్వీన్:
కన్నెగంటి నరసింహారావు ..... డి హెచ్ ఆర్/ వాది
మరియు
గుంజి ప్రసాద్ .... జె.డి.ఆర్/ ప్రతివాది
టు
గుంజి ప్రసాదు సన్నాఫ్ రాములు, డోర్ నెం. 15- 151-1 రాజుపేట,తిరువూరు నగర పంచాయతీ, తిరువూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
....(జెడిఆర్/ ప్రతివాది)

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబర్ గల ఇ.పిలో ఆర్డర్ 21 రూల్ 54 సిపిసి ప్రకారం నోటీసులు శ్రీ కోర్టు వారి ద్వారానూ, రిజిష్టరు పోస్టు ద్వారా నూ పంపినను మీపై అమలు జరిగి ఉండలేదు. సదరు ఇ.పి.ని ది.16-07- 2024వ తేదీకు వాయిదా దయ చేయించివున్నారు. కావున మీరు సదరు తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ ఉదయం 10-30 గంటలకు హాజరై మీ తరపు ఆక్షేపణలు ఉన్నయెడల కోర్టు వారికి తెలియపరచుకొనగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్వరుల ప్రకారం
వాయిదా తేదీ.16-07-2024

పల్లెపాటి శ్రీనివాసరావు
డిహెచ్.ఆర్ పరుపు న్యాయవాది,
తిరువూరు ఎన్టీఆర్ జిల్లా.
సెల్. **9948036128, 9494889355**

రెవెన్యూ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

- కలెక్టర్ డికె బాలాజీ
- పలుచోట్ల ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

కంకిపాడులో పాల్గొన్న కలెక్టర్ బాలాజీ

పెడనలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్


బంటుమిల్లి మండంలో...

ప్రజాశక్తి-కంకిపాడు : సెలవు దినాలతో సంబంధం లేకుండా అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించే రెవెన్యూ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కంకిపాడు మండల తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవం సందర్భంగా విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్‌డిఒ డి రాజు, డిపిఒ నాగేశ్వర నాయక్, ఎండిఒ పి. అనూష, తహసిల్దార్ ఎం. రామకష్ణ , పాల్గొన్నారు. అలాగే పెనమలూరు మండల తహశీల్దారు కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవం మండల తహశీల్దారు పి.యన్.డి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ అధికారి డి. రాజు పాల్గొని రెవిన్యూ శాఖ ప్రజలకు అందించే సేవలు, పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ కుమార్ బాబు, రీ సర్వే ఉప తహశీల్దార్ అనిల్ కుమార్, న్నికల విభాగపు ఉప తహశీల్దారు భవానీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన** : స్థానిక మార్కెట్ యార్డులో తాసిల్దార్ ఆర్ రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ లు బొడ్డు వేణుగోపాలరావు, అబ్దుల్ హన్ను, పార్టీ సీనియర్ నాయకులు చలపాటి ప్రసాద్, కాగిత నాగేశ్వరరావు, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి మండలంలో రెవిన్యూ దినోత్సవ వేడుకలు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ వై. రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలకు రెవెన్యూ శాఖ అందించే వివిధ సేవలను గురించి తహసీల్దార్ అనంతరం రిటైర్డ్ సిబ్బందిని సత్కరించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ మొక్కను నాటారు. రైతు నాయకులు కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు వీఆర్వోలు ఇద్దరినీ శాలువాలతో సత్కరించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : నీటి తీరువా ప్రతి రైతు సకాలంలో చెల్లిస్తే తద్వారా కెనాల్ ఆధునికరణ పనులకు ఉపయోగకరంగా ఉంటుందని మండల తాసిల్దార్ సునీల్ కుమార్ అన్నారు. స్థానిక పాల శీతలీకరణ సమావేశపు హాల్లో రెవెన్యూ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జంగం మోహన్ రావు, డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ, ఎంఈఓ 2 గోపాలరావు, జడ్పిటిసి సభ్యులు, షకీలా బేగం, వీఆర్వోలు, మండల రైతులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : తాసిల్దార్ కుసుమకుమారి ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ దినోత్సవం నిర్వమించారు. వందల సంవత్సరాల చరిత్ర ఉన్న రెవెన్యూ డిపార్ట్మెంట్ కి ప్రభుత్వం ద్వారా గుర్తింపు లభించే దినోత్సవ వేడుక జరుపుకోవడం గర్వకారణం అని కుసుమకుమారి అన్నారు. డిప్యూటీ తాసిల్దారు ధనలక్ష్మి, ఎంపీపీ ఏడుపుగంటి రాజామణి, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, రేణుక రావు, నర్రా వెంకట అప్పారావు, మండల వీఆర్వోల అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ తో పాటు అన్ని గ్రామాల వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కనకవల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ విఆర్ఓ పెనమకూరు జగద్రక్ష రావును సత్కరించారు. **ప్రజాశక్తి ఉయ్యూరు** : రెవిన్యూ దినోత్సవం పురస్కరించుకుని గురువారం ఉద్యోగ విరమణ చేసిన రెవిన్యూ ఉద్యోగులను మండల తహసిల్దార్ ఎన్. గురుమూర్తిరెడ్డి ఘనంగా సత్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రిటైర్డు డిప్యూటీ తహసిల్దార్లు గాంధీ, నాగేశ్వరరావు, వీఆర్వో రామలింగేశ్వరరావు, టైపిస్టు భాస్కరరావు, వాచ్మెన్ జ యరాజుకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. డిప్యూటీ తహసిల్దా ర్ శ్రీధర్, ఆర్ఎ, వీఆర్వోలు, సాయిపురం సర్పంచ్ సూరపనేని ప్రసాద్, ఉయ్యూరు ప్ర భుత్వ వైద్యశాల మాజీ చైర్మన్ మండవ జయదేవ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : రెవిన్యూ శాఖ తమ ఖ్యాతి ఇనుమడించేలా ప్రజలకు సేవ చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, మాజీ జిల్లా కలెక్టర్ ముక్తేశ్వరరావు సూచించారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు సామాన్య ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : చెల్లని చెక్కు కేసులో నిందితుడు పెద్దిబోయిన శ్రీనివాసరావుకి జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. మచిలీపట్నం మండలంలోని జొన్నలవారి మోడీ గ్రామానికి చెందిన అడ్డాల నాగరాజు, సమీప గ్రామమైన సత్రంపాలెంలో ఎంపీయుపీ పాఠశాలలో ప్రభుత్వ టీచర్‌గా పని చేస్తున్న పెద్దిబోయిన శ్రీనివాస రావుకి 10 లక్షలు అప్పు ఇచ్చారు. అప్పు చెల్లించే క్రమంలో శ్రీనివాసరావు నాగరాజుకు 2018లో బ్యాంక్ చెక్కు అందజేశారు. దీనిని బ్యాంకులో వేయగా బ్యాంక్ అధికారులు చెల్లదని చెప్పడంతో నాగరాజు న్యాయ స్థానంలో ఫిర్యాదు చేశారు. గురువారం విచారణ నిర్వహి ంచిన ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఎన్ మేరీ ఈ మేరకు తీర్పు చెప్పారు. ఆరు నెలలు జైలు శిక్ష విధించి మూడు నెలల్లో నగదు చెల్లించాలని ఆదేశించారు.

రైలు ఢీకొని మహిళ మృతి

ప్రేమలీల(ఫైల్‌పోట్)

ప్రజాశక్తి - గుడివాడ : రైల్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందివాడ మండలం టెలిఫోన్ నగర్‌కు చెందిన కర్రే ప్రేమలీల(63) మల్లాయి పాలెం సమీపంలోని రైలు ఢీకొని మృతి చెందినట్లు తెలిపారు.

రాజీనామాలపై మాజీ వాలంటీర్లు ఫిర్యాదులు

ప్రజాశక్తి - గుడివాడ : వైసిపికి చెందిన కొంతమంది నాయకులు తమను బలవంతంగా వాలంటరీ పోస్టులకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేశారని మాజీ వాలంటీర్‌లు గురువారం 1టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ వాలంటీర్‌లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమపై వత్తిడి తీసుకువచ్చి తమను రాజీనామాలు చేయించిన నాయకులు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని, ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని, పలువురు మాజీ వాలంటీర్లు వాపోయారు.

రామోజీరావుకు నివాళి

ప్రజాశక్తి-గన్నవరం : పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన రామోజీరావు మరణం ఆరంగానికి తీరనిలోటని రాష్ట్ర టిడిపి నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు అన్నారు. రామోజీరావు దశదిన కార్యక్రమం సందర్భంగా రంగన్నగూడెం కమ్యూనిటీ హాల్‌లో రామోజీరావు చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎమ్.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎమ్.పి.సి.ఎస్ అద్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, పి.ఎ.సి.ఎస్ మాజీ అద్యక్షులు తుమ్మల దశరధరామయ్య పాల్గొన్నారు.

నీటి సంరక్షణ, పొదుపుపై అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు : నీటిని వధాచేయకుండా ముందు తరాలకు జలవనరులను సంరక్షించుకోవలసిన బాధ్యత అందరి పైనా ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు పి. శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ వారోత్సవాల్లో చివరిరోజైన గురువారం నీటి సంరక్షణ, పొదుపు, వధాపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి పట్టణం లో ప్రజల అవగాహన కొరకు ప్రదర్శనచేశారు. ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని, మొక్కలు నాటి సంరక్షించడం అలవాటుగా చేసుకుని, నీరు వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని తెలియజేస్తూ విద్యార్థులు పట్టణంలో ప్రదర్శన చేశారు, పీఈటీ రమణ పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రకు కేకు తినిపిస్తున్న జనసేన నాయకులు బండి రామకృష్ణ

మంత్రి కొల్లు రవీంద్ర పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర మంత్రి మచిలీపట్నం శాసనసభ్యులు కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు గురువారం నగరంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. అలాగే జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ రామకృష్ణ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో జనసేన పార్టీ ఇంచార్జ్ రామకృష్ణ కేక్ కట్ చేయించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు గడ్డం రాజు, కొట్టే.వెంకట్రావ్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా కోనేరు సెంటర్‌లో నిర్వహించిన వేడుకలలో కేక్ కట్ చేసి అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తెదేపా కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వారంలో ఒకరోజు ప్రజాదర్బార్ నిర్వహిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

కెవికె శాస్త్రవేత్తకు బంగారు పతకాలు ప్రదానం

ప్రజాశక్తి ఘంటసాల : ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ స్నాతకోత్సవం బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్తగా పని చేస్తున్న డా.రేవతి కి పిహెచ్.డికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రెండు బంగారు పతకాలను అందు కున్నారు. విశ్వ విద్యాలయంలో పిహెచ్.డిలో అందరికంటే అత్యధిక గ్రేడ్ పాయింట్ సాధించినందుకు ఒక బంగారు పతకం,మహిళల్లో అందరికంటే అత్యధిక గ్రేడ్ పాయింట్ సాధించినందుకు మరొక బంగారు పతకం అందుకున్నట్లు డా.రేవతి తెలిపారు.

ప్రశంసాపత్రాలు అందుకుంటున్న డాక్టర్ రేవతి

టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

సారథికి శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-ఉయ్యూరు : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన టిడ్కో గహ నిర్మాణం త్వరగా పూర్తిచేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గహనిర్మాణ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కొలుసు పార్థసారథిని గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదవారి సొంతింటికల సాకారం చేయాలన్న సంకల్పంతో చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిలక్షల ఇళ్ళు నిర్మించారని తరు వాత అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ ప్రభుత్వం వాటికి కనీస వసతులు కల్పి ంచకుండా పాడుబెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని త్వరితగతిన నిర్మాణపనులు పూర్తిచేసి అర్హులకు అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జం పన వీరశ్రీనివాస్, రాజులపాటి ఫణి, అజ్మతుల్లా, వీరస్వామి తదితరులు పార్థసారథిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికుల్ని తొలగించొద్దు

ఎంఎల్ఎ, ఎంఇఒలకు సిఐటియు వినతి

ప్రజాశక్తి-నందిగామ

మధ్యాహ్నం భోజన కార్మికుల్ని అక్రమంగా తొలగించొద్దని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎంఇఒ పద్మకుమారిలకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను తొలగించాలని కొంతమంది అధికార పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని, దానిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కార్మికులపై రాజకీయ వేధింపులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులను యధాతధంగా కొనసాగించాలని కోరారు. కార్మికులు గత 23 సంవత్సరాలుగా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్లో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారాన్ని వండిపెడుతున్నారని తెలిపారు. వీరంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలేనని చెప్పారు. ప్రభుత్వం నుండి బిల్లులు సకాలంలో రాకపోయినా, అప్పులు తెచ్చి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ వంట చేసి పెడుతున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకనుణంగా మెనూ రేట్లు పెంచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, వేల్పుల ఏసోబు, కర్రి వెంకటేశ్వరరావు, హుస్సేన్, సుశీల, నాగేంద్రం, సత్యవతి, ఆదూరి సుశీల, నాగేంద్రమ్మ, దుర్గ, మల్లేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సౌమ్యకు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

పుస్తకాల పేరుతో దోపిడీని అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-మైలవరం: కార్పొరేట్ ,ప్రైవేట్ శాలల యాజమాన్యాలకు విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడంతో పుస్తకాలు అమ్మకాల పేరుతో దోసుకుంటున్నారని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం చరణ్, ఉపాధ్యక్షుడు సాయి ఆరోపించారు. స్థానిక శ్రీ చైతన్య, నారాయణ, ప్రైవేట్ పాఠశాల లో పాఠ్య పుస్తకాల అమ్మకాల గురించి గురువారం ఎస్ఎఫ్ఐ బందం పర్యటించి మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వసతి సౌకర్యాలు లేకుండానే మైలవరంలో కార్పోరేట్ పాఠశాలలు కొనసాగుతున్నాయని అధికారులు కనీస సౌకర్యాలు లేకపోయినా పర్మిషన్లు ఇస్తున్నారని విమర్శించారు. ప్రతి పాఠశాలలో పుస్తకాల అమ్మకాలలో వేలాది రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని పుస్తకాల అమ్మకాల విషయంలో విద్యాశాఖ అధికారులు ఎలాంటి ప్రకటన ఇప్పటివరకు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠ్య పుస్తకాల విషయంలో అధికంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని వై.వై కాలనీలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. మల్లేశ్వరరావు గురువారం పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. వై వై కాలనీలో పరిసరాలను శానిటరీ మేస్త్రీలు, హెల్త్ కార్యదర్శి, శానిటేషన్ కార్యదర్శి, ఆశా వర్కర్లతో పాల్గొన్నారు. సదరు ప్రాంతంలో పై సిబ్బందితో టీములుగా ఏర్పాటు చేసి వర్షాకాలం దృష్ట్యా అతిసార వంటి వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఆహారం తినే ముందు, తిన్న తరువాత చేతులు శుభ్రం చసుకోవాలని సూచించారు.

కంప్యూటర్ టేబుల్ బహూకరణ

ప్రజాశక్తి-వత్సవాయి: దాతల సహకారంతో మక్కపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌ని అభివృద్ధి చేస్తానని పాఠశాల హెచ్ఎం చిత్రాల వెంకటేశ్వరావు అన్నారు. పాఠశాలకు మోటమర్రి రామారావు జ్ఞాపకార్థం వారి మనవళ్ళు సాయిరాం రాజేష్ రూ.3500 విలువచేసే కంప్యూటర్ టేబుల్‌ని గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా దాతను అజ్మీరు శ్రీనివాసరావు, ప్రసాదు అభినందించారు.

భువనేశ్వరి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక గాంధీ సెంటర్లో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షుడు కాజా రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. **నందిగామ:** నారా భువనేశ్వరి పుట్టిన రోజు వేడుకలు నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో టిడిపి నాయకులు గురువారం నిర్వహించారు. నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కేక్‌ను కట్ చేశారు.

అమ్రితసాయిలో పాలిటెక్నిక్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల

పరిటాల సమీపంలోని అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు మాట్లాడుతూ కళాశాలలో పాలిటెక్నిక్ కోర్స్ లో 4 బ్రాంచులు ఉన్నాయని, పాలిటెక్నిక్ కోర్స్ తో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఈ టెక్నికల్ కోర్స్ లో మంచి ప్రణాళికతో పాటు, కళాశాలలో ఉన్న ప్రయోగశాలల ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిచుకోవాలని, తద్వారా విజయం సాధించవచ్చునని తెలిపారు. పాలిటెక్నిక్‌లో సబ్జక్ట్స్ పాఠ్యాంశాల ప్రాముఖ్యతను, కళాశాల విధి విధానాలను తల్లితండ్రులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొంద వచ్చని, పాలిటెక్నిక్ కోర్స్ తో గవర్నమెంట్ సంస్థలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని, ఇండియన్ ఆర్మీ, రైల్వే, ఎయిర్ లైన్స్, ఇరిగేషన్, ట్రాన్స్ కో, సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు కూడా పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అఫ్ అకడమిక్స్ డాక్టర్ పి. చిరంజీవి, డైరెక్టర్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎం.శ్రీదేవి పాల్గొన్నారు.

బిసి మంత్రిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి-కంచికచర్ల: బిసి సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి సవితను రాష్ట్ర సచివాలయంలో గురువారం మాజీ ఎంపిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు, నియోజకవర్గ బిసి సెల్ నాయకుడు విజయ్ బాబు బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌సి, ఎస్‌టిల హక్కులపై అవగాహన : రాజు

ప్రజాశక్తి-మైలవరం: రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామానికి చెందిన బట్టపర్తి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బుల్లా రాజారావు నుండి నియామక పత్రాన్ని అందుకున్నట్లు రాజు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీల భద్రత కోసం త్వరలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాజు పేర్కొన్నారు.

చెట్ల నరికివేత

ప్రజాశక్తి-నందిగామ: రామిరెడ్డిపల్లి నుండి గుమ్మడిదూరు వెళ్లే గట్టు మూల వద్ద విద్యుత్ శాఖ అధికారులు విచక్షణారహితంగా చెట్లు నరికివేశారు. జీవరాశి మనుగడకు ప్రాణాధారమైన చెట్లను నరికివేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని నెమలి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులతో పాటు మరో మైనర్ గంజాయి విక్రయిస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. గ్రామానికి చెందిన మనుబోలు ఏడుకొండలు, ఆదిమల్ల వీరబాబు, గంటి గోపీచంద్‌తో పాటు మైనర్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు. మైనర్‌ను విజయవాడ హోంకు పంపినట్లు చెప్పారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. తిరువూరు సిఐ షేక్ అబ్దుల్ నబీ కేసు విచారిస్తున్నారు.

మంత్రి నిమ్మలను కలిసిన తాతయ్య

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయి మండలం పోలంపల్లి దగ్గర మున్నేరు పాత ఆనకట్టకు పడిన గండి గురించి ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చర్చించారు. గురువారం మంత్రిని కలిసిన తాతయ్య గండి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తాతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ గంగయ్య, డిఈ రామక్రిష్ణ, నాయకులు వేగినేటి గోపాలకృష్ణ, యార్లగడ్డ విశ్వనాథం, పొన్నం బాలాజీ, చల్లా తులిశారావు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-నందిగామ: ఏటూరు గ్రామంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడి స్కూల్లో చదివిన ఐదేళ్ల నిండిన అంగన్వాడి చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు బాలింతలతో పాటు గర్భిణులకు పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను నేర్పిస్తున్నామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ మెటీరియల్ ఎగ్జిబిషన్ నిర్వహించి అవగాహన కల్పించి అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి అంగన్వాడీ కార్యకర్తలు చటారి సుజాత, ద్వారక, రమణ ఆయాలు పాల్గొన్నారు.

కంచికచర్ల: మున్నలూరు, మొగులూరు గ్రామంలో అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం సీడీపీఓ భాగ్యరేణుక ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వజర్ కరీమ తదితరులు పాల్గొన్నారు.

ఏజీ శ్రీనివాస్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కంచికచర్ల: రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌ను కంచికచర్లకు చెందిన టిడిపి నాయకుడు ఆర్ఎస్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం అమరావతి హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గొల్లనపల్లిలో నగం తవ్వేసిన క్వారీ

మైనింగ్‌పై పెద్దల కన్ను...?

మైనింగ్ క్వారీలు కొల్లకొడితే కోట్లు గడించొచ్చు. ప్రకృతి సంపదను దోచేసినా ఎవ్వరూ అడగరు. అధికారంలో ఉన్నోళ్ల పాత్ర ఉంటే అధికారులు కూడా అటువైపు చూడరు. అవకాశం ఉన్నంత వరకు చిక్కినంత దోచుకోవచ్చు. ఇదీ కొద్ది రోజులుగా గన్నవరంలో వినిపిస్తున్న మాట. క్వారీలకు అనుమతులు ఇవ్వాలని మైనింగ్ అధికారులను గుత్తేదార్లు కోరితే ప్రభుత్వం నుంచి సిగ్నల్ రావాలని చెబుతున్నారు. దాని కోసం గుత్తేదార్లు ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా అధికారంలో ఉన్నోళ్ల కళ్లు మైనింగ్‌పై పడ్డాయని తెలుస్తోంది. అందులో జిల్లాకు చెందిన పెద్దలు ఉన్నారని చెబు తున్నారు.

- ప్రభుత్వం నుంచి సిగ్నల్స్ కోసం ఎదురుచూపులు
- మందకండెం భూములు కొల్లగొట్టేందుకు రంగం సిద్ధం
- ప్రకృతి సంపద కాపాడాలని రైతుల వినతి

ప్రజాశక్తి- గన్నవరం

వందల ఎకరాల్లో మైనింగ్ క్వారీలు

గన్నవరం మండలం గొల్లనపల్లి, సావరగూడెం, చిక్కవరం, కొండపావులూరు, పురుషోత్త పట్నం, గోపవరపుగూడెం గ్రామాల్లో వందల ఎకరాల్లో క్వారీలున్నాయి. గత కొన్నేళ్లుగా గుత్తేదారులు క్వారీలు కొల్లగొట్టారు. ఐదు హెక్టార్లు అనుమతులు తీసుకోవడం పది హెక్టార్లు తవ్వేసుకోవడం జరుగుతోంది. మైనింగ్ అధికారులకు ముడుపులు చెల్లించి ఇష్టానుసారంగా క్వారీ సంపదను కొల్లగొట్టారనే ఆరోపణలు ఉన్నాయి. కొండల పక్కనే ప్రభుత్వ పట్టా భూములు తక్కువ రేటుకు కొనుగోలు చేసి తవ్వేసారు. పెద్ద గోతులు పెట్టడంతో పశువులు వాటిలో పడి ప్రమాదాలకు గురవుతున్నాయి. మైనింగ్ నిబంధనలు తుంగలో తొక్కి భారీ గోతులు పెట్టి రబ్బీసును తవ్వేసుకుని పోతున్నారు. లక్షల్లో సొమ్మును సంపాదిస్తున్నారు. గుత్తేదార్లు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. అక్రమ మైనింగ్ తవ్వకాలు ఆపాల్సిన రెవెన్యూ అధికారులు కూడా పట్టించుకోలేదు. ఎందుకంటే వారికీ ముడుపులు చెల్లించారనే విమర్శలు వచ్చాయి.

మందకండెం భూములపై కన్ను...

మండలంలోని గొల్లనపల్లి, చిక్కవరం, మెట్లపల్లి కొండలకు మధ్యలో మందకండెం భూములు 500 ఎకరాలున్నాయి. మెట్లపల్లి వైపు కొండగట్టు మరో 300 ఎకరాలుంది. ఈ భూములు లీజుకు తీసుకున్న గుత్తేదారు తవ్వడానికి ప్రయత్నిస్తే ఆయా గ్రామస్తులు గొడవ చేయడంతో ఆగిపోయారు. ప్రకృతిని ధ్వంసం చేయొద్దని స్థానిక రైతులు పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో గుత్తేదారు సదరు భూముల్ని పెద్దోళ్లకు అమ్మేశారు. కొండల్ని తవ్వేయడానికి వారు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. రాష్ట్రంలో వైసిపి పోయి టిడిపి అధికారంలోకి రావడంతో మైనింగ్ తవ్వకాలకు బ్రేక్ పడింది. కోట్లుకొల్లగొట్టేందుకు సదరు వ్యక్తులు సిద్ధమవుతున్నారని అంటున్నారు. అయితే క్వారీ తవ్వకాలకు టిడిపి ప్రజా ప్రతినిధుల సహకారం కావాల్సి ఉంటుంది. గన్నవరంలో ఉన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అక్రమంగా కొండలు తవ్వను అని స్పష్టం చేశారు. గుత్తేదార్లు క్వారీల తవ్వకాలకు సహకరించాలని ఆయన్ను అడిగేందుకు పావులు కదుపుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తవ్వుతామని చెప్పి తర్వాత అడ్డగోలుగా తవ్వుకుందామని ఆలోచనలో గుత్తేదారులు ఉన్నట్లు సమాచారం. దీంతో గుత్తేదార్లు తాము కొనుగోలు చేసిన భూమిని తవ్వడానికి కొంత సమయం పట్టేలా ఉంది.

పెద్దలు రంగంలోకి...

నియోజకవర్గానికి చెందిన జిల్లాకు చెందిన గుత్తేదారులు, పెద్దలు, పార్టీ నాయకులు రంగంలోకి దిగుతున్నారని తెలుస్తోంది. మైనింగ్ క్వారీ తవ్వకాల్లో వాటాలు తీసుకుంటే కోట్లు జేబులోకి వస్తాయని భావిస్తున్నారట. గన్నవరం పరిసర గ్రామాల్లో ఉన్న క్వారీలను కొల్లగొట్టేందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు మొదలెట్టారని తెలుస్తుంది. మైనింగ్ అధికారులు కూడా ఒకే చెబితే వచ్చే త్వరలో క్వారీ తవ్వకాలు చేపడతారని తెలుస్తోంది. అయితే తోటపల్లి పరిధిలో క్వారీ తవ్వకాలు సాగుతున్నాయని తెలిపారు. నూజివీడు అధికారపార్టీ నేత సహకారంతో గుత్తేదార్లు క్వారీ తవ్వకాలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఆ తర్వాత గన్నవరం మండలంలోని గొల్లనపల్లి, కొండపావులూరు గ్రామాల్లోని కొండల్లోకి దిగుతారట. ప్రకృతి సంపదను కాపాడేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకో వాలని రైతులు కోరుతున్నారు.

విత్తనాలు వెదజల్లుతున్న కలెక్టర్

వరి విత్తనాలు వెదజల్లిన కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : అర్హులైన రైతులందరికీ వివిధ ప్రభుత్వ పథకాల కింద లబ్ధి చేకూరుస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కలెక్టర్ గురువారం గూడూరులో వ్యవసాయ అధికారులతో కలిసి గ్రామ రైతు డొక్కా గోవిందరాజులు పొలంలో వరి విత్తనాలు వెదజల్లే పద్ధతి పరిశీలించి, కలెక్టర్ స్వయంగా వరి విత్తనాలు వెదజల్లారు. అనంతరం రామరాజుపాలెం కాలువ పక్క పొలాల్లో రైతులు వేసిన వరి నారుమడి పరిశీలించారు. మాన్యువల్‌గా వెదజల్లే విధానం, ట్రాక్టర్ (సీడ్ డ్రిల్) ద్వారా వరి విత్తనాలు విత్తే విధానం పరిశీలించారు. వరి పొలాలను సాగుకు సిద్ధం చేసే క్రమంలో రోటోవేటర్ ద్వారా చదును చేసే విధానం కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తనను కలిసిన రైతులతో మాట్లాడి వరి సాగు సమస్యలు, దిగుబడి వ్యయం తదితర అంశాలపై రైతులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొలకరి సాగు సీజన్ ప్రారంభమైందని, రైతు భరోసా కింద రైతులకు సాగు పెట్టుబడి సాయం అందించనున్నామని, ఇతర రైతు సంక్షేమ పథకాల కింద అందవలసిన సాయం రైతులకు అందేలా చూస్తా మన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ పద్మావతి, ఏ డి ఏ మణిధర్, మండల వ్యవసాయ అధికారి జివి శివప్రసాద్, తాసిల్దారు శాంతి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

రేపు మినీజాబ్ మేళా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 22వ తేదీన శనివారం మచిలీపట్నంలో జిల్లా ఉపాధి కార్యాలయంలో నిర్వహించే మినీ జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు యువకులు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు కోరారు. స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కష్టాజిల్లా, ఎన్.టి.ఆర్ జిల్లా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు నోబెల్ కాలేజ్ ఎదురుగా ఉన్న కిళ్ళీ సోడా బిడి వర్కర్స్ సంఘం హాల్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నామని తెలిపారు. ఈ మినీ జాబ్ మేళా కార్యక్రమంలో డి.మార్ట్, రిలయన్స్, ఫెడరల్ స్కిల్ అకాడమీ, ఫ్లిప్ కార్ట్, జ్యోతి ఫెసిలిటీ సెంటర్,కాసా మోటార్స్ తదితర కంపెనీల వారు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. కావున జిల్లాలోని పదవ తరగతి ఐటిఐ డిప్లమా మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 12 వేల నుండి 25 వేల వరకు వేతనం లభిస్తుందని తెలియపరిచారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్ సైట్ లో వివరములు నమోదు చేసుకోగలరు. ఇతర వివరములకు 8142416211 (వాట్సప్ కాల్)నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు.

పిజిఇ సెట్ ఫలితాల్లో ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఏపీ పీజీఇ సెట్‌లో రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు 40 ర్యాంకులు సాధించినట్లు వి. వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మ సూటికల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు గురువారం తెలిపారు. కళాశాలలో బి.ఫార్మసీ పూర్తి చేసుకున్న 40 మంది ఈ పరీక్షను తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు రాష్ట్రంలోని ఉన్నత కళాశాలలో గాని, విశ్వవిద్యాలయాల్లో కానీ ఎంఫార్మసీ చదివే అవకాశం సాధించినట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో తమ కళాశాల విద్యార్థులు 100 లోపు ఐదుగురు ర్యాంకులు సాధించారని, వెయ్యిలోపు 18 మంది విద్యార్థులు, రెండువేల లోపు 17 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ పరీక్షలో అత్యుత్తమంగా కె. సాంబయ్య 43వ ర్యాంకు, సిహెచ్ సువర్ణ 57వ ర్యాంకు, ఎం. నరసింహనాయుడు 68వ ర్యాంకు, ఎం కుసుమ సిరి 88 వ ర్యాంకు, సిహెచ్. రాంపండు 99వ ర్యాంకు లభించాయని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను యాజమాన్య సభ్యులు కళాశాల చైర్మన్ డాక్టర్ వి నాగేశ్వరరావు సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వి. సత్యనారాయణ మరియు కో-సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వి. రామకృష్ణ, అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే. అమీనాబీ, డాక్టర్ టి. ప్రశాంతి, డాక్టర్. బి. మోహన్ గాంధీలు అభినందించారు.

సిహెచ్ సువర్ణ | కె. సాంబయ్య | నరసింహనాయుడు

వికెఆర్‌లో మెగా జాబ్‌మేళా

జాబ్ మేళాలో మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి విమానాశ్రయం ఎదురుగా ఉన్న వి.కే. ఆర్ కళాశాలలో గురువారం మెగా జాబ్ మేళా ఉత్సాహంగా జరిగింది. రాష్ట్రంలోని పేరొందిన 15 సంస్థ లకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు జరిపారు. 480 మంది యువతి, యువకులు పాల్గొన్నారు. 125 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతి, యువకులు వ్యక్తిగత స్కిల్స్ ను పెంచుకుంటే పేరొందిన కంపెనీల్లో ఉద్యోగాలు పొందడం సులభం అవుతుందన్నారు. చదువు కేవలం విజ్ఞానానికి ఉపయోగపడుతుందని, వ్యక్తిగత సామర్థ్యాలను పెంపొందించుకోవడం వల్ల మంచి ఉద్యోగం పొందడంతో పాటు ఆర్థికంగా ఎదగడానికి వీలుంటుందన్నారు. ప్రతిభ కలిగిన వారికి ఉద్యోగ అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జాబ్ మేళా ప్రతినిధి అరవింద్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లో యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. యువశక్తిని ఉపయోగించు కోవడానికి అనేక కంపెనీలు, ప్రైవేట్ సంస్థలు ముందుకు వస్తున్నాయని చెప్పారు. ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. యువకులు సాఫ్ట్వేర్ రంగంలో తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకుంటే ఉద్యోగం పొందడం చాలా సులభమ న్నారు. మంచి వేతనం కూడా లభిస్తుందన్నారు. డెక్కన్ కెమికల్స్, ఐసీఐసీ బ్యాంకు, యాక్సిస్ బ్యాంక్, ఫోక్స్‌కాన్, హెూండై, ఆల్ స్టోడం, రాకమెన్ ఇండస్ట్రీస్, డైకిన్, సన్ గవ్ కంపెనీలతో పాటు మరో 10 కంపెనీలు పాల్గొన్నాయని ఆయన తెలిపారు. జాబ్ కి సెలెక్ట్ అయినవారికి వేతనం 15వేల నుంచి 20 వేలు వస్తుందన్నారు. అనుభవం పెరిగిన తర్వాత వేతనం మరింత పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ పాల్గొన్నారు.

వరినాట్లు ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని గురజాడ గ్రామంలో వరి నాట్లు మొదలయ్యాయి. కరెంటు బోర్లు కింద వరి నారుమల్లు పోసి రైతులు వరి పెంచి నాటు వేశారు. మండలంలో ప్రధానంగా రైతులు వరి సాగుచేస్తారని, సబ్సిడీపై ఎరువులు పురుగు మందులు రైతు సంఘం నాయకులు కొల్లి వెంకట రామయ్య, రాజులపాటి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వరినాట్లు వేస్తున్న దృశ్యం

ఫిజిక్స్ ఉపాధ్యాయుడి కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గురుకుల విద్యాలయంలో 8,9, పదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో ఫిజికల్ సైన్స్ బోధించేందుకు అర్హతకాల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్విపి కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంఎస్సీ ఫిజికల్ సైన్స్ లేదా బిఈడి పాసైన వారు అర్హులని చెప్పారు. ఎంపిక చేయబడిన ఉపాధ్యాయుడికి నెలకి 16, 100 జీతంగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం 8712625033 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

విఎంసి పాలన గాడిలో పడేనా..?

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థకు దేశ స్థాయిలోనే ఒక ప్రత్యేక స్థానం, చరిత్ర ఉండేది. విజయవాడ కార్పొరేషన్ ఏర్పడిన తొలినాళ్లలో పాలకపక్షంగా వ్యవహరించిన కమ్యూనిస్టులు (సిపిఎం, సిపిఐ) నాయకత్వంలో నడిచిన ఆనాటి పాలన ఒక సువర్ణాధ్యాయమని, అది ఎన్నటికీ రాదని రాజకీయాలకతీతంగా ఆయా పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు నేటికీ చర్చించుకోవడం సర్వసాధారణం. ఆనాటి వామపక్షాల పాలనలో ఆనాటి మేయర్లుగా వ్యవహరించిన టి వెంకటేశ్వరరావు, ఐతారాములు వంటి వారు దేశ స్థాయిలోనే మేయర్లకే మేయర్లుగా వ్యవహరించారని ఈ నాటికీ కూడా చెప్పుకుంటుంటారు. నగర పాలనపై స్పష్టమైన అవగాహన, ఆలోచన, 43, 44 రాజ్యాంగ సవరణ వలన కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులు-విధులు, వాటి సాధన కోసం విజయవాడ నగర ప్రజల తరుపున కమ్యూనిస్టులు పోట్లాడి సాధించిన వైనం నేటికీ గుర్తుండిపోయే అంశాలు. అంతేగాక నగర ప్రజలపై పైసా పన్ను భారం మోపకుండానే...మౌలిక సదుపాయాలు, వనరుల కల్పించడం, బూస్టర్ల ద్వారా కొండ ప్రాంతాల 13 డివిజన్ల పరిధిలోని వేలాది కుటుంబాలకు మంచినీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, మెట్లు, రహదారి, రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు తదితర అనేక సదుపాయాలను ఆనాడే కల్పించడం జరిగింది. అంతేగాక తుమ్మలపల్లి కళాక్షేత్రం దగ్గర నుంచి మాకినేని బసవపున్న మునిసిపల్ స్టేడియం, సింగ్‌నగర్ ఫ్లైఓవర్, బందర్, ఏలూరు, రైవస్ కాలువలపై పలు బ్రిడ్జీల నిర్మాణం, బుడమేరుపై వంతెన, పలు ప్రధాన రహదారుల ఏర్పాటు ఆనాడే జరిగింది. కృష్ణానది నుంచి రక్షిత మంచినీటిని పైపుల ద్వారా నగర ప్రజలందరికీ అందించడం, విద్యా, వైద్య సంస్థల ఏర్పాటు ఆకాలంలోనే జరిగింది.మరీ ముఖ్యంగా ప్రజలకు సంబంధించిన విఎంసి విలువైన ఆస్తులను, రాబడులను కాపాడటంలో, వాటికి రక్షణగా నిలవడంలో వారు అద్వితీయమైన పాత్ర పోషించారని చెప్పక తప్పదు. నగరపాలక సంస్థకు సంబంధించిన విలువైన ఆస్తులు, సంస్థల ఏర్పాటుతో పాటు వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండేది. ఆనాటి పాలకవర్గానకు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మధ్య సమన్వయంతో పాలనా పరంగా ముందుకు సాగేవారు. ఎక్కడా ఎటువంటి రెడ్‌టేపిజం ఏర్పడేది కాదని ఆనాటి అధికారులు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ నాటికి నగరపాలక సంస్థకు ప్రధాన ఆదాయ వనరుగా చెప్పుకునే నగరంలోని పలు మునిసిపల్ కాంప్లెక్స్‌లు ఆనాడు నిర్మించినవే. ఒక్క ముక్కలో చెప్పాలంటే...ఆనాటి అభివృద్ధి ముఖచిత్రమే నేటికీ ఆనవాళ్లుగా ఉన్నాయని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల నుంచి వినిపిస్తున్న మాట. మరొక ముఖ్యమైన అంశం...ఆనాటి పాలకవర్గం నేతల్లో అత్యంత నిజాయితీ, ప్రజల పట్ల నిబద్ధత, సమస్యల పట్ల అవగాహన, పోరాడే తత్వం, సాధించాలనే పట్టుదల, సింప్లిసిటీ ఉండేది. మురికివాడల అభివృద్ధి, పేదల వాడల్లో రహదారులు, మంచినీటి సరఫరా, శానిటేషన్ మెరుగుదల, మరుగుదొడ్ల సదుపాయం, ప్రతి డివిజన్ పరిధిలో రీడింగ్ రూమ్‌ల ఏర్పాటు జరిగింది. ఇలా అనేక రూపాల్లో కమ్యూనిస్టుల పాలన ముద్ర నేటికీ నగరంలో లేకపోలేదు.

ఆనాటికీ...ఈ నాటికీ ఎంత వైవిధ్యం..?

అయితే ఆనాటికీ (కమ్యూనిస్టులు)...ఈనాటి (వైసిపి) పాలనను బేరీజు వేసుకుంటే నక్కకు...నాగలోకానికి ఉన్నంత తేడా అని స్వయంగా అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షం టిడిపి వర్గాల నుంచే వినిపిస్తున్న మాట. నగరపాలక సంస్థ పాలకపక్షంలోని ప్రతి స్థాయిలో పెచ్చుమీరిన అవినీతి, అక్రమాలు, ప్రధానంగా విఎంసి ఆస్తులను, సంస్థలను కారు చౌకగా ప్రయివేటు వారికి కట్టబెట్టడం, సంస్కరణల పేరుతో చెత్త పన్ను దగ్గర నుంచి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధింపు, వివిధ రకాల పన్నుల బాదుడు పెరిగిపోయింది. అధికార పక్షం, అధికారులు, ఉద్యోగుల మధ్య లోపించిన సమన్వయం, పెరిగిపోతున్న రెడ్‌టేపిజం, అడుగడుగునా పైరవీలు, విఎంసి ఆస్తులను అయిన వారికి కైంకర్యం చేయడం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి న్యాయబద్ధంగా రావాల్సిన వందల కోట్ల నిధులను రాబట్టలేని దైనీయ స్థితి నేడు నెలకొన్నది. నగరపాలక సంస్థపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం పెరిగిపోతూ, పలు రూపాల్లో భారాలకు ఆదేశాలు జారీ చేస్తూనే...విలువైన విఎంసి ఆస్తులను ప్రయివేటు వారికి కట్టబెట్టే నిర్ణయాలు పై స్థాయిలో చక చక చేసి, వాటిని విఎంసిపై రుద్దడం, మందబలంతో ఏకపక్షంగా భారాలను ఆమోదించేయడం నేడు విఎంసిలో సర్వసాధారణమైంది. మేయర్‌కు డిప్యూటీ మేయర్లకు, మేయర్‌కు కార్పొరేటర్లకు, మేయర్‌కు అధికారుల మధ్య లోపించిన సమన్వయంతో నగరపాలక సంస్థ పాలన గాడి తప్పినట్లయింది. ఎంతో విలువైన స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ స్కీమ్‌కు సంబంధించిన రూ.289 కోట్లు, 15వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ శిఫారసుల కనుగుణంగా సాధించుకోవాల్సిన నిధులు, సుమారు ఐదారువందల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విఎంసికి ఏళ్ల తరబడి విడుదల కాని వైనం నెలకొన్నది. వీటి గురించి, ప్రభుత్వ స్థాయిలో అడిగే దిక్కు లేకుండా పోయింది. నిండుకున్న విఎంసి ఖజానాతో శిలాఫలకాలతో అభివృద్ధి వెక్కిరిస్తుంది. పౌరసేవలన్నీ ప్రయివేటు ఏజెన్సీల ద్వారా నిర్వహిస్తుండటంతో డబ్బు లేనిదే సేవ లేదు అనే పరిస్థితుల్లో ప్రస్తుత నగరపాలక సంస్థ పాలనా తీరుపై పలు విమర్శలు వినిపిస్తున్న తరుణంలో నూతన రాష్ట్ర ప్రభుత్వంలోనన్నా విఎంసి పాలన అన్ని రకాలుగా గాడిలో పడుతుందేమోనని నగర వాసులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: రెవెన్యూ డేను పురస్కరించుకుని గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు రెవిన్యూ శాఖ ద్వారా అందజేస్తున్న వివిధ సేవల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన వారిని ఘనంగా సత్కరించారు. **నందిగామ:** నందిగామలో జరిగిన కార్యక్రమంలో ఆర్‌డిఒ రవీంద్రరావు ఉద్యోగ విరమణ చేసిన రెవెన్యూ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కటారపు పుల్లయ్య, చిన్న వెంకటేశ్వర్లు, దాదా, అప్పారావు పాల్గొన్నారు.

జెన్‌కో చీఫ్ ఇంజినీర్‌గా శ్రీధర్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఏపీ జెన్ కో ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నూతన చీఫ్ ఇంజనీర్‌గా బొడ్డ శ్రీధర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఇబి ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డాక్టర్ ఎన్టీటీపీఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ ఉమా విజయ్ చంద్, బ్రాంచ్ సెక్రటరీ జి సాల్మన్ శాస్త్రి, లైజన్ ఆఫీసర్ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యప్రసాద్ పాల్గొన్నారు.

వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన కేత బ్రహ్మయ్య (63) గ్రామంలోని ఊర బావికి తాడు కట్టి ఉరేసుకొని దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొన్నాళ్లుగా బ్రహ్మయ్య మానసికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. బ్రహ్మయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జగన్‌ను కలిసిన మహేందర్‌రెడ్డి

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానీపురం ఎన్టీఆర్ జిల్లాలోని శ్రీరామ రూపా బాయ్ ట్రస్ట్ బోర్డు మెంబర్ గట్ల మహేందర్ రెడ్డి గురువారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు.

వైసిపి కార్యాలయంపై దాడి

ప్రజాశక్తి-వత్సవాయి: సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా టిడిపి మూకల దౌర్జన్యకాండ కొనసాగుతూనే ఉంది.

జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండల కేంద్రంలో ఉన్న వైసిపి కార్యాలయంపై కొందరు గుర్తుతెలియని వారు విధ్వంసాన్ని సృష్టించారు. పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించిన వాళ్లు టీవీ, ఫర్నిచర్, బోర్డులు, ఫ్లెక్సీలు, జెండా దిమ్మె తదితర వస్తువులను పగలగొట్టారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పార్టీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

చిల్లకల్లు సబ్‌స్టేషన్‌లో సాంకేతిక మరమ్మతుల నిమిత్తం 22వ తేదీ శనివారం ఉదయం పది నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జగ్గయ్యపేట, తొర్రగుంటపాలెం, బలుసుపాడు, అనుమంచిపల్లి, గండ్రాయి, షేర్‌మహమ్మద్‌పేట, రామచంద్రునిపేట, గరికపాడు, జగ్గయ్యపేట, ఆటోనగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జగ్గయ్యపేట డిఇ జె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం గ్రామంలో గురువారం రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ మోనిషా మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న క్రమంలో రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎరువులు అవసరమైన వాటిని మాత్రమే వాడాలని సూచించారు. అలాగే పచ్చిరొట్టె పంటలు వేయడం వల్ల ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో 50 శాతం రాయితీపై పచ్చి రొట్టె విత్తనాలు సరఫరా చేస్తున్నామన్నారు. వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటికే మండలంలో 200 క్వింటాళ్ల వరి విత్తనాలు అమ్మడం జరిగిందని తెలిపారు. అనంతరం రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ యుగంధర్, రైతులు పాల్గొన్నారు.

దుర్గగుడికి పాదయాత్ర

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే దుర్గగుడికి పాదయాత్రగా వస్తామని కొండపల్లి బాలాజీ స్ట్రీట్ తెలుగు మహిళలు మొక్కుకున్నారు. కోరిక నెరవేరడంతో గురువారం కొండపల్లి నుంచి విజయవాడ కనకదుర్గ గుడి పాదయాత్రగా బయలుదేరి వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంపాల సీతారామయ్య, అడుసుమల్లి హరిబాబు, భయ్యా రామోజీ, మహిళ నేతలు అడుసు మల్లి అనిత గుంటుపల్లి రాజేశ్వరి జంపాల మంజుల, చనుమోలు పద్మావతి, బొర్రా విజయలక్ష్మి, కొడాలి రమాదేవి, ఉమా, రజిని రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలం లక్ష్మీపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ గొల్లమందల శ్రీనివాసరావు గురువారం స్టూడెంట్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణతో మెలగాలన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, విద్యార్థులు ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని శారీరక దఢ త్వాన్ని కూడా పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఎం.హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు బి.నాగు, ఉపాధ్యాయులు సుజాత కుమారి, పద్మలత, శ్యామల తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు:** జుజ్జూరు గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల, ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగ్స్, యూనిఫామ్ తదితర విద్యార్థులకు సంబంధించిన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు నాగుల్ మీరా, టిడిపి అధ్యక్షుడు మారెల కోటయ్య, మాజీ వైస్ ఎంపీపీ టి.వీరబాబు, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, కాపా విష్ణు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని బంగారు కోట్ల సెంటర్ లో 21వార్డ్ లోని సెంట్రల్ స్కూల్ (బోర్డు హైస్కూల్) విద్యార్థులకు గురువారం పుస్తకాల కిట్లను 21వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి గెల్లా సంధ్యారాణి వైకుంఠేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెడ్ మిస్ట్రెస్ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరువూరులో...

వీరులపాడులో...

డిజిపికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఆంధ్రప్రదేశ్ డిజిపిగా ఉద్యోగోన్నతి పొందిన ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావుకు ఏపి పిటిడి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎస్వీ శేషగిరిరావు తదితరులు గురువారం కలిసి శాలువాకప్పి, శుభాకాంక్షలు తెలిపారు.

18 మంది జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ గవర్నర్‌పేటలో ఓ ఇంట్లో జూదమాడుతున్న 18 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాలపర్తి వీధిలో పెద్ద సంఖ్యలో పేకాట రాయుళ్ళ జూదమాడుతున్నట్లు స్పష్టమైన సమాచారం రావడంతో పోలీసులు ఈ దాడులు చేశారు. ఇందులో నిందుతుల నుంచి రూ.1,26,670 నగదు, 18 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. గవర్నర్‌పేట పోలీసులు కేసును నమోదు చేసిన విచారణ జరుపుతున్నారు.

రోడ్ల మలుపులు... ప్రమాదాలకు పిలుపులు

కేసరపల్లి వద్ద మలుపు

ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరం మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారుల్లో మలుపులు ప్రమాదాలకు పిలుపులుగా మారాయి. మలుపుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనాలు ఢీ కొంటున్నాయి. దీనికి తోడు రోడ్ల కూడా గోతులు పడటంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. గన్నవరం నుండి సావరగూడెం వెళ్లే రోడ్డులోఐదు మలుపులున్నాయి. రోడ్డుకు ఇరువై పులా ముళ్ల కంచెలు మొలవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. వేగంగా వ చ్చే బైకులు అదుపు తప్పి ఢీ కొంటున్నాయని జనాలు చెబుతున్నారు. ఇటీవల కాలంలో రోడ్డు మ లుపులో రెండు లారీలు అదుపు తప్పి పొలాల్లో పల్టీ కొట్టాయి. లారీ డ్రైవర్, క్లీనర్ తీవ్ర గాయా లకు గురయ్యారు. అదే విధంగా వేగంగా వెళ్తున్న కారు మలుపు వద్ద అదుపు తప్పింది. పొలాలోకి దూసుకెళ్లడంతో డ్రైవర్ కింద పడి మతి చెందాడు. అదే విధంగా బైకుపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు పల్టీ కొట్టడంతో పక్కనే ఉన్న వాగులో పడగా ఒకరు మతి చెందాడు. ఆర్‌అండ్బి అధి కారులు హెచ్చరిక బోర్డులు పెట్టాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. ముస్తాబాద నుండి పురుషోత్తపట్నం వెళ్లే రోడ్డులో రెండు చోట్ల మలుపులున్నాయి. సిమెంట్ బ్రిక్స్ కంపెనీ వద్ద ఉన్న మలుపు చాలా డేంజర్గా మారిందని వాహనచోదకులు చెప్పారు. రాత్రిళ్లు ఎదురెదురు గా వస్తున్న వాహనాలు ఢీ కొడుతున్నాయి. రోడ్డుపైన గోతులు పడటంతో ఇబ్బందిగా మారింద ని చెబుతున్నారు. ముస్తాబాద చెరువు మలుపు వద్ద కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా తుమ్మ చెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో రాత్రిళ్లు బైకులు వేగంగా వెళ్తూ ఎదురెదురుగా ఢీకొని వాహనచోదకులు గాయపడుతున్నారు. గత మూడు నెలల కాలంలో పది మంది గాయపడ్డారు. అధికారులు రోడ్లకు మరమ్మతులు చేయడం లేదు. వాహనచోదకులు అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. రోడ్లు వేస్తున్న అధికారులు సూచిక బోర్డులు పెట్టడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శ ఉంది. వెంకటనరసింహాపురం వద్ద ఉన్నమలుపులో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. బైకులు స్పీడ్గా వస్తుండట 0తో ప్రమాదాలకు గురవుతున్నాయి. ఎంతో మంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇటీవల ఓ వ్యక్తి స్పీడ్ గా వెళ్తూ మలుపులో పల్టీ కొట్టాడు. తీవ్ర గాయాలకు గురవడంతో ఆసుపత్రికితరలించారు. ఆటోలు కూడా ప్రమాదాల బారిన పడుతున్నాయి. అధికారులు మలుపుల వద్ద సూచిక బో ర్డులు పెట్టించడంతో పాటు స్పీడ్ బ్రేకర్లు వేయించాలని విన్నవిస్తున్నారు. రోడ్డు కిరువైపులా పెరిగినతుమ్మలను తొలగిస్తే చాలా ప్రమాదాలు నివారించబడతాయని వాహనచోదకులు తెలిపారు. ఇప్పటికైనా ఆర్అండ్ బీ అధికారులు రంగంలోకి దిగి మలుపుల వద్ద రోడ్డు బాగు చేయించడంతో తో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సావరగూడెంగూడెం వెళ్లే రోడ్డు లో మలుపు

ఘనంగా వెంకట్రామ్ పుట్టినరోజు వేడుకలు

అవనిగడ్డలో కేక్ కట్ చేస్తున్న మండలి వెంకట్రామ్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో గురువారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గాంధీ క్షేత్రానికి నియోజకవర్గం లోని ఆరు మండలాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి వెంకట్రామ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు సందర్భంగా గాంధీక్షేత్రంలో మండలి అభిమాన కుటుం బం ఆధ్వర్యంలో 30 మంది గ్రామ పంచా యతీ పారిశుధ్య కార్మికులకు, 25మంది నిరుపేదలకు మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్ వస్త్రదానం చేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధనరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ జిల్లా నాయకురాలు తలశిల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-చల్లపల్లి : మండలి వెంకట్రామ్‌ను స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి మండలం నుంచి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, రాజులపాటి అంకమ్మ, నాయకులు రాజులపాటి జగదీష్, పఠాన్ జిలాని ఖాన్, కనకదుర్గలు వెంకట్రామ్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి మండలం తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. మండల టిడిపి అధినేత నడకుదిటి జనార్ధనరావు, జడ్పీటీసీ మెడబలిమి మల్లి ఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.అలాగే మోపిదేవి ప్రెస్ క్లబ్, ఎస్ఆర్‌వైఎస్ పి జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 26వ రోజు గురువారం భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ను మండలి సాయి సుప్రియ, శీలం అక్షరలు ప్రారంభించారు.

పెదపారుపూడి మండలంలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలం లోని మోపర్రు, ఈదుల మద్దాల గ్రామాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శివ నాగమణి, అరుణలు పాల్గొన్నారు. ఐదు సంవత్సరంలో నిండిన పిల్లలందరిని పాఠశాల విద్య అభ్యసించడానికి గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి ఎంపీపీ స్కూల్ కు పంపించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల వయసుకు తగినట్లుగా విద్యను అందిస్తోన్నట్లు తెలిపారు.సర్పంచ్ శేఖర్, ఈవోపిఆర్డి వంశీ సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు తగదు : మాజీ మంత్రి కఠారి

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపికి అనుకూలంగా వ్యవహరించిన వారిపై టిడిపి నాయకులు కక్ష సాధింపు ధోరణి మంచి పద్దతి కాదని మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక భైయ్యావారి వీధిలో కఠారి ఈశ్వర్‌కుమార్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి అనుకూలంగా లేనన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన అనంతరం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు తులసీలు డాక్యుమెంట్ రైటర్ చందరాల హరిరాంబాబు, యార్లగడ్డ మురళీ, జూనియర్ జమదగ్ని ఇతర బిసి, ఎస్సీలను బెదిరించడం మంచి పద్దతి కాదన్నారు. గతంలో మీ పార్టీ, మీ పైన అనుచిత వ్యాఖ్యలు, ఇతర చర్యలు వారు నిజంగా చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప ఇలా బెదిరించడం మంచి పద్దతి కాదని హితవు పలికారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న రఘురామ కృష్ణంరాజు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీవల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని గురువారం ఉండి శాసనసభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు, అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ (రాజా) దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సూపరిడెంట్ బొప్పన సత్యనారాయణ, అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు.

గుర్రపుడెక్క తొలగించాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) : పంట కాలువ, మురుగు కాలువలలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటి కూరను వెంటనే నిర్మూలించాలని కౌలు రైతు సంఘం ప్రభుత్వానికి గురువారం విజ్ఞప్తి చేసింది. మురుగు, పంట కాలువలలో పేరుకుపోయిన మేరకను తీయించి, కాలువలకు మరమ్మతులు చేయించి రైతాంగాన్ని ఆదుకోవాలని, పంట కాలు వలకు నీరు విడుదల చేయకముందే పనులు పూర్తి చేయాలని నాయకులు తెలిపారు. ఈ విషయంలో పామర్రు నియోజక వర్గానికి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చర్యలు తీసుకుంటారని రైతులు, కౌలు రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్కు రైతులు సిద్దమవుతున్న వేళ సంబంధిత అధికారులతో చర్చించి మండలంలోని మేజర్, మైనర్ కాలువలలో పూడికతీత పనులు తీయించాలని, కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని కౌలు రైతు సంఘం విజ్ఞప్తి చేసింది.

కొండాలమ్మను దర్శించుకున్న కామినేని

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న కొండాలమ్మ అమ్మవారిని కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మ వారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకి అమ్మవారి శేష వస్త్రం, అమ్మవారి చిత్రపటంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. వీరికి వేద ఆశీర్వచనము అందజేశారు.

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెనిగండ్ల రాము ఇటీవల తనను కలసిన అభిమానులకు పుష్పగుచ్చాలు దండలు కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే నోటు పుస్తకాలు ఇవ్వాలని కోరడంతో అభిమానులు నోటు పుస్తకాలు అందజేశారు. గురువారం స్థానిక ఎజికె ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు నోట్బులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోదరుడు వెనిగండ్ల రామకృష్ణ, 1టౌన్ సి.ఐ ఇంద్రశ్రీనివాస్‌లు పంపిణీ చేశారు. టిడిపి నాయకుల పాల్గొన్నారు.

23న సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని స్థానిక నోబుల్ కళాశాల గ్రౌండ్‌లో ఈ నెల 23 ఆదివారం సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపిక నిర్వహిస్తామని కృష్ణాజిల్లా హాకీ సంఘం కార్యదర్శి శ్రవణం హరికిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1వ తేదీ, 1995 వ సంవత్సరం ముందు జన్మించిన క్రీడాకారులు పోటీలో పాల్గొనేందుకు అర్హులు అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు పుట్టిన తేదీ ధ్రువపత్రం, ఆధార్ కార్డుతో 23 వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు నోబుల్ కళాశాలకు ఎంపిక నిమిత్తం రావాలని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27 నుండి 30వ తేదీ వరకు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగే 14 వ అంతర్ జిల్లా సీనియర్ పురుషుల హాకీ ఛాంపియన్షిప్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. మరిన్ని వివరములకు 7013786846 నెంబరుకు సంప్రదించాలని ఆయన కోరారు.

రఘురామకు మండలి స్వాగతం

ప్రజాశక్తి-అవనిగడ్డ : భాషాద్వేషాల పాలనకు వ్యతిరేకంగా తాను చేసిన పోరాటం సఫలమైందని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు తెలిపారు. గురువారం అవనిగడ్డకు విచ్చేసిన ఆయనను ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా రఘురాం కష్ణంరాజు మాట్లాడుతూ తెలుగు భాషా పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ పరిరక్షణ కోసం గత ప్రభుత్వంపై తాను చేపట్టిన పోరాటం ప్రజలు గమనించి తమ భావాన్ని ఓటు రూపంలో చెప్పి కూటమికి అద్భుతమైన విజయం అందించారన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నూతన ప్రభుత్వం సుపరిపాలన అందించేలా భగవంతుని ఆశీస్సులు లభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, శీలం అశ్విని కుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, చల్లపల్లి ఉపసర్పంచ్ బొమ్మనేని రాజకుమార్, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు మార్ల రాంబాబు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న మట్టి మాఫియా

విద్యార్థులకు బ్యాగ్, డ్రస్ పంపిణీ చేస్తున్న ఆంజనేయరెడ్డి

యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ నగరపాలక సంస్థ 40వ డివిజన్ ఆకుల రాజేశ్వరరావు వీధిలో గల శ్రీ కనమర్లపూడి సుబ్బారావు నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి యూనిఫాం, బ్యాగ్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ యరడ్ల అంజనేయ రెడ్డి పాల్గొని స్టూడెంట్ కిట్‌లో భాగంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బ్యాగ్, షూట్, డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కెవివి ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీట్ అవతవకతలపై విచారించాలని

విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి-నందిగామ: నీట్ పరీక్షపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేయాలని ఎస్‌ఎఫ్ఐ ఆద్వర్యంలో నందిగామ అక్షర జూనియర్ కాలేజీ వద్ద గురువారం విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్ మాట్లాడుతూ నీట్ యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ రావడం, వారందరికీ 720/720 మార్కులు రావడంపై ఎన్నో అనుమానాలు వస్తున్నాయని తెలిపారు. అదే సెంటర్లో ఎగ్జామ్ రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179 ప్రశ్నలను అట్టెంప్ట్ చేయగా అందులో 163 కరెక్ట్ అయ్యాయని, ఆమెకు 636 మార్కులు రావాలి ఉండగా 720/720 ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నీట్ ఎగ్జామ్ వివాదంపై ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వివరణ ఇస్తూ పరీక్షలో సమయం కోల్పోయినట్లు నివేదించిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడం వల్ల 718, 719 మార్కులు వచ్చాయని, ఒక ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఉన్నాయని, అందువల్ల రెండు ఆప్షన్లు సరైనవిగా ప్రకటించి 44 మంది అభ్యర్థుల మార్కులు 715 నుంచి 720కి పెరిగాయని చెబుతుందన్నారు. తొలుత జూన్ 14న ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించి ఆ తరువాత ఎన్నికల కౌంటింగ్ రోజున పరీక్షా ఫలితాలు విడుదల చేయడంపై ఎన్నో సందేహాలు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ మాజీ నాయకులు అనీఫ్, హాషేన్, ఖజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి చిట్టినగర్‌లో వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్‌లో వేంచేసి వున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీ క్రోదినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ పౌర్ణమి 21వ తేదీ శుక్రవారం నుండి జ్యేష్ఠ బహుళ చవితి 25వ తేదీ మంగళవారం వరకు జరగనున్నట్లు అలయ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు తెలిపారు. గురువారం దేవాలయ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పిసి) విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి టిటిడి వేద విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ మురికిపూడి మణిదీప్ కుమార్, ప్రధాన అర్చకులు వినుకొండ రత్నమాచార్యులు, శ్రీనివాసులగోపాల్ పాల్గొంటారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 నుండి 12.30 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుండి 8.30 వరకు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, పిళ్లా విజయ్ కుమార్, గూడేల రామకృష్ణ, మజ్జి శ్రీనివాసరావు, పోతిన ధర్మారావు పాల్గొన్నారు.

- రెడ్డిగూడెం నుంచి ఇతర మండలాలకు తరలింపు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రజాశకి-రెడ్డిగూడెం: ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలంలో మట్టి మాఫియా చెలరేగింది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నియమావళికి ముందు నాటి అధికార పార్టీ నేతల అండదండలతో మండలం నుంచి చుట్టుపక్కల ఉన్న మండలాలకు, వ్యాపారం కోసం ఇటుకల బట్టిలకు ఎలా అనుమతిలు లేకుండా మట్టి దోపిడీ చేస్తున్నారు అని గగ్గోలు పెట్టిన వారు నేడు అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఎలాంటి అనుమతులు లేకుండా ఈ మట్టి దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతుంది. ఒక రాజకీయ పార్టీ నాయకుల అండదండలతో అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ ఉన్నారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మద్దులపర్వ నుంచి విస్సన్నపేటకు

రెడ్డిగూడెం మండలం మద్దులపర్వ గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న విస్సన్నపేట మండలానికి పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టి తరలిపోతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణా అవుతున్నప్పటికీ ఇటు రెడ్డిగూడెం మండల అధికారులు గానీ విస్సన్నపేట మండలంకు చెందిన అధికారులు కానీ పట్టించుకోవడం లేదు.

చెరువులను సైతం పెకలిస్తున్న మట్టి మాఫియా

రెడ్డిగూడెం మండలంలో గల రంగాపురం పెద్ద చెరువు, నాగులూరు ఆర్ అండ్ బీ రహదారి ప్రక్కన గల సాయన్నచెరువు, రావుల చెరువు, పాతనాగులూరు గ్రామం మాలపల్లి చెరువు, ఓటుకుంట, గళ్ల చెరువు ఈ చెరువుల నుండి ప్రక్కనే ఉన్న మైలవరం, చంద్రాల, వెల్వడం ఇటుక బట్టీలకు ఇతరత్రా అవసరాలకు కూడా లారీలు, ట్రాక్టర్లు ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. దూరాన్ని బట్టి లారీ మట్టికి 10 నుంచి 15 వేల రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే రుద్రవరం, నరుకుళ్ళపాడు, రెడ్డిగూడెం, అన్నేరావుపేట, మద్దులపర్వ గ్రామానికి చెందిన చెరువుల నుండి ఇటుకలు తయారీకి మట్టి తవ్వకాలు ద్వారా పెద్ద ఎత్తున మట్టి నిల్వలు డంపింగ్ చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

రాజకీయ పార్టీ నేతల అండదండలతో ఈ మట్టి దందా కొనసాగుతున్నందు వలన అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ, ఒక రకంగా మట్టి దోపిడీ దారులకు అధికారులు భయపడుతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా చెరువులను ధ్వంసం చేసే ప్రక్రియకు అధికారులు కళ్లెం వేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రెడ్డిగూడెం మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు విషయమై తహసీల్దార్ ఎల్ ఝాన్సీలక్ష్మి కుమారిని వివరణ కోరగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకుంటామని ఇప్పటికే పోలీసులకు తెలియజేశామని తెలిపారు.

ఎంపి చిన్నికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ని టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు సుకాశి కిరణ్‌కుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 51వ డివిజన్ కమిటీ ఆఫీసులో కిరణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం టిడిపి కార్యకర్తలు ఎల్లప్పుడూ సైనికుల్లా పనిచేసేవారు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీతల కనకారావు, బేవర రవికుమార్ కిలిమి నాగరాజు, పొట్నూరి శేషు, రాయన చిన్న, కొరగంజి వినోద్, సుకాసి లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు కుటుంబసభ్యులు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దంపతులు దర్శించుకున్నారు. గురువారం అమ్మవారి దర్శనానికి వచ్చిన వారికి ఆలయ ఈవో కె.ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీ అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. ఈవో అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు.

ఐటి విభాగంతో ఇఒ సమావేశం

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఆలయ ఈవో కె.ఎస్. రామారావు ఆలయం ఐటీ విభాగం వారితో గురువారం సమావేశం నిర్వహించారు. దేవస్థానలో ఐటి వ్యవస్థ గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఐటీ విభాగం వారితో పాటుగా 9 అండ్ 9 సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధి మరియు సంబంధిత విభాగాల వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో ఆలయం నందు ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి, అమ్మవారిని భక్తులకు మరింత చేరువ చేయుటకు గాను ఆలయం నందు జరుగు ప్రతి సేవ కార్యక్రమం భక్తులకు చేరేలాగా చూడుటకు ఉన్న అవకాశాలపై సమీక్షించారు. యాత్రికులకు సాంస్కృతిక కార్యక్రమాలు, పరోక్ష సేవలపై మరింత అవగాహన కల్పించే విధముగా డిజిటల్ మార్కెటింగ్, తదితర చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తులకు మరింత సులువుగా, ఆలస్యం లేకుండా త్వరగా సంబంధిత సేవలు అందించుటకు గాను చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐటి విభాగం సిబ్బందితో మాట్లాడుతున్న ఇఒ రామారావు

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

ప్రజాశక్తి-విజయవాడ: చెడునడత కలిగిన వ్యక్తులతో సత్సంబంధాలు కలిగి ఉండి విధులలో అలసత్వం వహించిన హెడ్ కానిస్టేబుల్‌ను పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ సస్పెండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నున్న పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎన్.నాగరాజు సక్రమంగా విధులు నిర్వహించకుండా రౌడీ షీటర్లు, గంజాస్మగ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకుని వారితో కలిసి మద్యం సేవించడం వంటివి చేస్తున్నాడని, నడిరోడ్లపై పార్టీలు చేసుకుంటూ విధులపట్ల నిబద్ధత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, అలసత్వం ప్రదర్శిస్తున్నాడని అందిన సమాచారం మేరకు విచారించిన అనంతరం పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామ కష్ణ నున్న హెడ్ కానిస్టేబుల్ ఎన్.నాగరాజును సస్పెండ్ చేశారు. చెడునడత కలిగిన వ్యక్తులతో సత్సంబంధాలు కలిగి ఉండటం, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, అటువంటి వారిపై చర్యలు తప్పవని, ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా నిక్కచ్చిగా వ్యవహరిస్తూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని నగర పోలీసు కమిషనర్ ఈ సందర్భంగా అధికారులను, సిబ్బందిని హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.